# మానవ వికాస వేదిక

## తెలంగాణ 4వ రాష్ట్ర మహాసభలు

## ఆహ్వానము

**తేదీలు: 11,12 జూన్ 2022 శని, ఆదివారములలో**
**వేదిక: స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మీటింగ్ హాల్,**
**యూనివర్శిటి ఆర్ట్స్ & సైన్స్ కాలేజి, సుబేదారి, హనుమకొండ జిల్లా.**

విశ్వం పదార్థమయం, చలనశీలి, సంఘటనలమయం, పరిణామశీలి. పదార్థ పరిణామ క్రమంలో జీవం పుట్టగా, అట్టి జీవం నుండి సూక్ష్మ క్రిములు, వృక్షాలు, జంతువులు ఉద్భవించాయి. ఆ క్రమంలోనే మనిషి పరిణమించాడు. అయితే, మనిషిలోని మెదడు, శరీర అవయవాల నిర్మాణంలో ఇతర జంతువులకు భిన్నంగా అభివృద్ధిలో ఉండటం వలన అతనిలో ఆలోచన, వివేచన, విచక్షణ ద్వారా సృజనాత్మక శక్తి ఏర్పడడంతో వైజ్ఞానిక జీవిగా ఎదుగుతూ శాస్త్రీయ పరిజ్ఞానంతో ప్రకృతి వైపరీత్యాలను అధిగమిస్తూ అనేక ఆవిష్కరణలను వెలువరించాడు. గుహల్లో జీవించిన ఆదిమానవుడి దశ నుండి గ్రహాలకు చేరుకునే ఆధునిక మానవుడి దశకు చేరాడు.

ఒకపక్క మనిషి వైజ్ఞానికంగా గగనాంతరాలకు ఎదుగుతుంటే మరో పక్క ఆదిమ, మధ్యకాలంలో విశ్వరహస్యాలను అన్వేషించే క్రమం, తరుచుగా వచ్చే ప్రకృతి వైపరీత్యాలను అవగాహన చేసుకోవడంలో కార్యకారణాన్ని, హేతుబద్ధతను గుర్తించక అశాస్త్రీయంగా దైవభావనను, ఆ తరువాత మతాన్ని సృష్టించుకొని ఆ సాలెగూడులోనే కొట్టుకుంటు అనేక మూఢనమ్మకాలను పెంచుకుంటు నేటికీ అనేక రుగ్మతలకు లోనవుతున్నాడు మనిషి. అలాగే, మన దేశంలో కుల వ్యవస్థతో మనుషులను విడదీసి వివక్షతను ఏర్పరచిన మనువాదం, బ్రాహ్మణిజం విషనాగుగా పడగవిప్పుతున్నది. ఈ విధంగా భావదాస్యంలో కూరుకుపోయిన మనిషిని విముక్తి చేయడానికి భావవిప్లవం తేవాల్సిన ఆవశ్యకతను భౌతికవాదులు, హేతువాదులు గుర్తించి సంఘాలను ఏర్పరిచారు.

ఆ ఉద్దేశ్యంతోనే శాస్త్రీయ, సామాజిక దృక్పథంతో 12 సెప్టెంబర్, 2004న హైదరాబాద్‌లో 'మానవ వికాస వేదిక' కొన్ని లక్ష్యాలతో ఏర్పడింది.